# స్క్రిప్ట్ సిద్ధంగా ఉంది సినిమా తియ్యండి!

పొత్తూరి విజయలక్ష్మి

తొలి రచన



# స్క్రిప్టు సిద్ధంగా ఉంది సినిమా తియ్యండి

(పొత్తూరి విజయలక్ష్మి తొలి రచన)

'ఆంధ్రప్రభ' సచిత్ర వారపత్రికలో

29.09.1982 నుండి ధారావాహికంగా ప్రచురణ

పొత్తూరి విజయలక్ష్మి

శ్రీ రిషిక పబ్లికేషన్స్

హైదరాబాదు

# *Script Sidhamga Undi Cinema Teeyandi*

By **Pothuri Vijayalakshmi**

© P. Vijayalakshmi

*First Edition* : 2015

*Price* : Rs. **100/-**

*For Copies* :
**All leading Book Shops**

*Page layout & Book Production* :
**Prasad Kommuri**

*Cover Page* :
**Bhavaraju V.Satyamurty**

*Cover Design* :
**Talla Srikanth**

*Published by* :
**Pothuri Vijaya Lakshmi**
*Sri Rishika Publications*
Flat No. 201; Vikasini Apartments
2-2-1121/3, New Nallakunta,
Hyderabad - 500 044
e-mail : pvlakshmi8@gmail.com
Ph : 040-2763 7729

*Printed at :*
**Karshak Art Printers**
(*Multicolour Printers & Designers*)
40-APHB, Vidyanagar, Hyderabad - 500 044
Ph : 040-2764 8261

శ్రీమతి పొత్తూరి విజయలక్ష్మిగారికి నమస్కారములు. ఇందులో 'స్క్రిప్టు సిద్ధంగా ఉంది... సినిమా తియ్యండి' మీరు రాసిన కథ జిరాక్స్ చేయించి పంపుతున్నాను. కొన్ని పేజీలు దొరకలేదు. హాస్య రచనల్లో ఇది నాకు నచ్చిన, మెచ్చిన కథ. శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావుగారు మెచ్చిన కథ.

ఇట్లు

మీ

వీరాభిమాని

**సత్యమూర్తి**

09.05.2015

# మీర జాలగలరా?

భావదారిద్ర్యానికి ఒకే ఒక్క ఉదాహరణ ఇమ్మంటే ఠక్కున గుర్తుకొచ్చేది మన సినిమాల్లో కథ. పేరులెన్ని ఉన్నా దేవుడొక్కడే అన్నట్లు మన వ్యాపారాత్మక సినిమాలన్నింటికీ ఇంచుమించుగా ఒక్కటే కథ. సినీప్రపంచానికి హాస్య వ్యంగ్య విశ్లేషణగా 1960లలో వచ్చిన 'విక్రమార్కుని మార్కు సంహాసనం'లో (ముళ్లపూడి వారి రచన) ఈ విషయం ప్రస్తావనకు వచ్చినా, ఆ రచన సినీరంగానికి సంబంధించిన అన్ని రంగాల్లోనూ కథను ఒక విభాగంగా మాత్రమే పరిశీలించింది. 1964-67 మధ్యలో ఆంధ్రసచిత్రవారపత్రికలో వచ్చిన 'కథ-సినిమాకథ-వాస్తవికత' (రచయిత పేరు గుర్తు లేదు) పూర్తిగా సినీకథ మీదనే! కాలేజిలో ఒక అమ్మాయి, అబ్బాయి అనుకోకుండా ఒకరినొకరు ఢీకొట్టుకున్నాక- కథ ఎలాగుంటుందో, సినిమాకథ ఎలాగుంటుందో, వాస్తవికత ఎలాగుంటుందో గొప్పగా విశ్లేషించిన హాస్య వ్యంగ్య చమత్కార ప్రతిభ ఆ కథ. దానికి దీటొస్తూనే, సృజనలో కొత్త పుంతలు తొక్కింది- 1982లలో ఆంధ్రప్రభలో వచ్చిన 'స్క్రిప్టు సిద్ధంగా ఉంది సినిమా తియ్యండి' "జయంతి" కలం పేరుతో పొత్తూరి విజయలక్ష్మి రచన. మొదటిది రేఖాచిత్రమైతే, రెండవది సమగ్ర తైలవర్ణ చిత్రం.

1950-2015 వరకూ విడుదలైన మెజారిటీ హిట్ సినిమాల ఏకైక కథని అంశంగా తీసుకున్నారు శ్రీమతి విజయలక్ష్మి. మొత్తంగా స్క్రీన్‌ప్లే, చాలావరకూ మాటలు, పాటలకు మకుటాలు సమకూర్చిన ఈ కథ- పేరుకి తగ్గట్లే సిద్ధంగా ఉన్న సినిమా స్క్రిప్టు. ఆద్యంతం సినీరంగంపట్ల అవగాహన ద్యోతకమయ్యే ఈ రచనలో ప్రతి వాక్యమూ అర్థవంతం. హాస్యం 'జబర్దస్తు'గా ఉంటే తప్ప నవ్వలేనివారిని కూడా కడుపుబ్బ నవ్వించగల ఈ రచనలో- సభ్యతకూ, సంస్కారానికీ లభించిన ప్రాధాన్యం గమనార్హం. ఇక స్థాయి పరంగా, 'ఫోర్త్ డైమన్షన్'ని అజరామరం చేసిన కొడవటిగంటి చేత సెబాసనిపించుకోగల ఓ చిన్న సన్నివేశం మచ్చుకి ఈ రచన నుంచి-

.... డాక్టరు దీర్ఘంగా నిట్టూర్చి కళ్లజోడు పట్టుకుని, 'చూడండి, అతనికి చాలా బలమైన గాయాలు తగిలాయి. రెండు గునపాలు పొడుచుకున్నాయి కదా!

వెన్నెముక మధ్యకీ విరిగిపోయింది. లివరు చిరిగి పీలికలు పీలికలు ఐపోయింది. కిడ్నీలు రెండూ కన్నాలు పడిపోయాయి. కడుపు కూడా ఎందుకూ పనికిరాకుండా పోయింది. గుండెకు రూపాయ కాసంత కన్నం పడడంవల్ల రక్తం విపరీతంగా పోయింది' అని, 'కంగారు పడకండి. ప్రాణాపాయం ఏమీలేదు. రక్తం ఎక్కించాలంతే!' అన్నాడు.

ఈ హాస్యం వినోదానికి కాక, వినోదాన్ని పంచాల్సిన చలనచిత్ర రంగంలో భావదారిద్ర్యంపట్ల ఆవేదనని ప్రకటించడానికి ఉద్దేశించబడింది. ఉత్తమ హాస్యం విషాదంలోంచి పుడుతుందనడానికి మచ్చు ఈ రచన.

విజయలక్ష్మి 'ప్రేమలేఖ'కు 'శ్రీవారిని' జతపర్చి సూపర్ హిట్ సినిమా తీసిన మేటి దర్శకుడు జంధ్యాల- స్క్రిప్టు సిద్ధంగా ఉన్నప్పటికీ ఈ రచనను సినిమాకి అనుకోలేదంటే- ఓ చిన్న కథ గుర్తుకొస్తోంది- సినిమారీలుని నములుతున్న ఒక ఆవుని సాటి ఆవు 'రీలు ఎలా ఉంది?' అనడిగిందట. 'దీనికంటే నవలే బాగుంది' అని బదులిచ్చిందిట మొదటి ఆవు.

చిత్రీకరణలో ఈ కథనశైలిని మీరజాలగలమా అన్న సంశయంతోనే కాబోలు- హాస్యాన్ని పండించడంలో ప్రజ్ఞావంతులైన మన సినీ దర్శకులెవ్వరూ ఇంతవరకూ ఈ రచనను చలనచిత్రంగా మలచే సాహసానికి పూనుకోలేదని అనుకోవాలి.

ఈ మాట ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే, నేటి చిత్రాల ప్రేరణతో 'హృదయ కాలేయం' అనే సినిమా తీసిన సంపూర్ణేష్‌బాబు ఒక్కరోజులో స్టార్ ఐపోయాడు. అప్పట్లో మీడియా ఇప్పటి తరహాలో ఉండి ఉంటే కనుక, శ్రీమతి విజయలక్ష్మి అప్పుడే చలన'చిత్ర'రంగంలో స్క్రిప్టు రచనలో మెగాస్టార్ అయుండేవారు.

రచయిత్రి విజయలక్ష్మి ప్రతిభాపాటవాలవల్లనే కాదు, మార్పు కోరని మన చలనచిత్రరంగం వల్ల కూడా- ఈ రచన నిత్యనూతనం. రచన ద్వారా ఆమె అందించిన ఆహ్లాదానికి ధన్యవాదాలు. రచనావ్యాసంగంలో ఆమె అందుకున్న స్థాయికి అభివందనాలు!

**వసుంధర**

హైదరాబాద్
మే 8, 2015.

# మేధావికి అభినందనలు!!

వేళాకోళాలు నన్ను అలరిస్తాయి. నా దృష్టిలో వేళాకోళాల రచనలు వ్యంగ్య రచనల కన్నా భిన్నమైనవి. వ్యంగ్య రచనలలో సమాజానికో, అందులోని వ్యక్తులకో చురకలు వేసి దాన్నో, వారినో ఒక గజం ముందుకు నడిపించాలన్న దురాశ దాగి ఉంటుంది. శుద్ధ మొద్దబ్బాయిలు, పడికట్టు సూత్రాలతో సినిమాలు తీసి పారేస్తుంటే వాటిని మళ్లీ మళ్లీ చూసి ఆ సూత్రాలను లేక పాటర్న్‌లను గమనించి సంసార పక్షాలని, సెన్సారు పక్షాలని ఔపోసన పట్టి వేళాకోళం చేస్తూ రివ్యూలను వ్రాయటం విక్రమార్కుడి మార్కు సింహాసనం ఎక్కాలని తపనపడే సినిమా భోజరాజుల కథా కమామీషు చెప్పటం అలనాడు ముళ్ళపూడి అలవాటు ఐతే ఒక సమయంలో మీటర్ లోతున ఉన్న సినిమాని ఒక సెంటీమీటర్ ఉద్ధరిద్దామనుకుని సినిమా ప్రపంచంలోకి దూరిపోయాడు.

మళ్లీ కొన్నాళ్లకి 1982లో 'జయంతి' అన్న రచయిత/త్రి "స్క్రిప్టు సిద్ధంగా ఉంది సినిమా తియ్యండి" అంటూ ఆంధ్రప్రభ సచిత్రవారపత్రికలో ప్రచురింపసాగింది. నేను అప్పటికి ఓ 70 అటువంటి కథలే ఉన్న సినిమాలు చూసి తరించి ఉన్నాను. ఎవరీ రచయిత/త్రి? ఏమీ ఈ కథ? అని ఆరాలు తీయబోయి మళ్లీ ముళ్ళపూడేనా? అని అనుమానించి జవాబు తెలియక చతికిలపడ్డాను.

నాలుగేళ్లు గడిచాయి. మిస్సమ్మలాగా అలరించే హాస్యంతో "శ్రీవారికి ప్రేమలేఖ" సినిమా విడుదలైంది. పొత్తూరి విజయలక్ష్మి ఆంధ్రా అంతా మారుమ్రోగి ఆ మోత కర్నాటకలో మా చెవుల కూడా పడింది. 1988 వచ్చింది. తెలుగు సాంస్కృతిక సమితి (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్) కార్యదర్శి బసిరెడ్డి సుధాకర్‌రెడ్డి నా దగ్గరకు వచ్చి–

"ఇప్పుడు పొత్తూరి విజయలక్ష్మిగారు మన బెంగుళూరులోనే ఉంటున్నారని తెలిసింది. ఆమెను మన కార్యక్రమానికి పిలవాలి. ఆవిడను పట్టుకోవటం ఎలా? అప్పుడే ఆవిడ సీరియల్ ఆంధ్రప్రభలో వస్తోంది. పొత్తూరి వెంకటేశ్వరరావుగారు ఆ వార పత్రికకు సంపాదకులు. నేను ఫలానా ఆవిడను కలుసుకోవాలనుకుంటున్నాను.

కనుక, జతపరచిన ఉత్తరమును ఆవిడకు పంపండి” అంటూ ఆయనను కోరుతూ ఉత్తరం రాశాను. ఆయన నా కోరికను మన్నించారు. మంచివాళ్ల మంచి కోరికలను మంచి సంపాదకులు ఆ రోజుల్లో మన్నించేవారు.

కొద్దిరోజులకు ఆవిడ నుంచి ఫోన్ వచ్చింది. ఆవిడ విజయనగరం అనే పేటలో ఉంటున్నారని, వీలు చూసి కలుస్తానని చెప్పారు. మా మధ్య మంచి స్నేహం ఏర్పడింది. ఈవిడే ‘జయంతి’ అన్న పేరుతో రచనలు చేసేది– అని ఎలా తెలిసింది అనేదే నేను చెప్పదలచుకున్న కథ.

ఒకరోజున నలుగురం ఊసులాడుకుంటుంటే సినిమాల ప్రసక్తి వచ్చి పాటల్లో అంత్యప్రాసల ప్రాముఖ్యత చాలా ఉంటుందన్నాను. అవునన్నారు వాళ్లు. అప్పుడు నేను ఒక రచనలో “తెల్లావు వేసింది నల్లపేడ – ఆ క్షణమే వచ్చాను నిన్ను చూడ” అని ఒక రచయిత వేళాకోళం చేశారు” అన్నారు. ఆ పాట “స్క్రిప్టు సిద్ధంగా ఉంది సినిమా తియ్యండి” లోనిది అన్నారు.

‘మరే’ అన్నాను.

అది రాసింది ఒక రచయిత కాదు, ‘జయంతి’ అనే రచయిత్రి అన్నారావిడ.

“అవునేమో! ఒక రచయిత్రి మాత్రమే పూర్తి సినిమా స్క్రిప్టుని అంత గొప్పగా రాయగలరు” అన్నాను.

ఆమె ‘థ్యాంక్స్’ అన్నారు, ఆనందంగా.

మీరే ఇంత ఆనందిస్తున్నారు. అసలు జయంతిగారు ఈ ప్రశంసలు వింటే ఎంత ఆనందిస్తారో. ఆ రచనకు నేను పెద్ద ఫ్యాన్‌ని. ఆవిడను కలుసుకోవాలని నా ప్రగాఢ వాంఛ. నా అన్వేషణ ఎప్పటికి ముగుస్తుందో అన్నాను.

“దేవుడు మీ కోరికను ఇవ్వాళ తీరుస్తున్నాడు. మా ఆవిడే మీరు చూడాలనుకుంటున్నావిడా అన్నారు” శివరావుగారు.

నమ్మలేకపోయాను. రుజువులు, సాక్షాలు చూపించారు. వెంటనే చేతులెత్తి నమస్కరించాను. ఆవిడ ఉబ్బితబ్బిబ్బయి పోయారు. మా సుధాకర్‌రెడ్డి కూడా ఆవిడ ఫ్యానే అని, ఆ కథను బైండ్ చేసి భద్రంగా దాచుకున్నారని చెప్పాను. ఆవిడ ఉబ్బితబ్బిబయి పోయారు.

మా ఆయనకు చిత్తరంజన్‌లో ఉద్యోగం కాదు గాని నాకు ఇంతమంది అభిమానులు ఉన్నట్లు ఇంతవరకు తెలియదని బాధపడ్డారు. పెళ్లిళ్ల వల్ల ఇలాంటి పొరపాట్లు దొర్లుతూనే ఉంటాయ్, బాధపడకండి అని ఓదార్చాం నేనూ, మా ఆవిడ.

ఈవిడ ఒక మేధావి. ఈ పుస్తకం పూర్తి చేసేసరికి మీరు కూడా ఆ విషయం తెలుసుకుంటారు. ఈమె దర్శకులకు, నిర్మాతలకు సలహాలిస్తారు కాని నటీనటులకు ఇవ్వరు. ఎందుకంటే వాళ్లు కోపగించుకొని 'ఈవిడ రాసిన కథ ఆధారంగా తీసే సినిమాలో నటించము' అని కట్టడి చేస్తే ప్రమాదం కదా!

రచయితలకు కూడా సలహా ఇవ్వరు. అలా ఇస్తే పోటీ పెంచుకోవడమే కదా! నిర్మాతలకి, దర్శకులకి శ్రేయోభిలాషిగా సలహాలిస్తూ తన నవలను వారు సినిమాలు తీసేలాగా ముందు జాగ్రత్తపడిన మేధావికి నా అభినందనలు.

**కవనశర్మ**

బెంగుళూరు,

మే 2, 2015.

# మరపురాని మధురానుభూతి

1982, సెప్టెంబరు నెల, మొదటివారం. పొద్దున్న పదకొండు. పోస్ట్ మాన్ వచ్చి ఒక తెల్ల కవర్ ఇచ్చాడు. చతుర పత్రిక నుంచి వచ్చింది. తీసి చూసాను.

కంగ్రాచ్యులేషన్స్ మీరు రాసిన నవల 'ప్రేమలేఖ' ప్రచురణకు తీసుకున్నాం. అక్టోబర్ నెలలో ప్రచురిస్తాం. పారితోషికం 1000 రూపాయలు.

అదీ ఆ ఉత్తరంలోని సారాంశం. అప్పుడు నాకు కలిగిన అనుభవం నేను ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రతి రచయితకీ జీవితంలో అటువంటి అనుభూతి కలిగే ఉంటుంది.

నా ఆనందాన్ని నా కుటుంబసభ్యులతో పంచుకున్నాను. స్వీట్ తెచ్చుకు తిని పండగ చేసుకున్నాం.

అంతవరకూ సరే! ఆరోజే మరో వింత అనుభవం....

ఆ వేళ సాయంత్రం మా ఫ్రెండ్స్ ఇంటికి వెళ్లాం. మేము ఉండే చిత్తరంజన్‌కి వచ్చే ఏకైక తెలుగు పత్రిక 'ఆంధ్రప్రభ' వారపత్రిక పోస్ట్ ద్వారా చందాదారులకు ఓరోజు అటూ ఇటూగా వచ్చేది. మాకింకా రాలేదు. వాళ్లకి వచ్చింది. తీసుకుని తిరగేస్తూ ఉంటే ఒక ప్రకటన...

"మీరు సినిమా చూస్తున్నప్పుడు, తీస్తున్నప్పుడు ఎలా అనిపిస్తుందో.... అచ్చు అల్లాగే అనిపించే రచన 'స్క్రిప్ట్ సిద్ధంగా ఉంది... సినిమా తియ్యండి" అతిత్వరలో"– అని బాక్స్‌లో వేసారు. గుండె ఝల్లుమంది.

ఆ పేరుతో రాసిన ఒక రచన అప్పటికి మూడు నెలల కిందట 'ఆంధ్రప్రభ'కు పంపించి ఆ మాటే మర్చిపోయాను. అది నా రచనా, కాదా? అని ఆరాటం.

మళ్లీ వీక్లీ వచ్చింది. మరో ప్రకటన– "మిమ్మల్ని కడుపుబ్బా నవ్వించే వ్యంగ్య రచన అతిత్వరలో" అని ఉంది. మళ్లీ సస్పెన్సు. అలా రెండు వారాలు ఊరించాక ఒక అర పేజీలో సత్యమూర్తిగారి కార్టూన్ 'స్క్రిప్ట్ సిద్ధంగా ఉంది... సినిమా తియ్యండి" రచన జయంతి వచ్చే వారమే ప్రారంభం అనే ప్రకటన.

రచయిత్రులలో విజయలక్ష్ములు చాలామంది ఉన్నారు. అందుకే జయంతి అని కలం పేరుతో రాసేదాన్ని.

'ఆంధ్రప్రభ'లో ఆ కథ మొదలయింది. మొదట్లో ఫుల్‌పేజి కార్టూన్ మూడు వారాలు సాగిన ఆ రచన పెద్ద హిట్. సత్యమూర్తి గారు మొత్తం 16 కార్టూన్లు వేసారు.

ప్రభలో ఉత్తరాల పేజీ నిండా ప్రశంసలు. హైదరాబాద్ నించి బంధు మిత్రుల ఉత్తరాలు. పారితోషికం పంపిస్తూ ఎడిటర్ గారు–

"లక్ష్మీగారూ మీ రచన చాలా బాగుంది, రాస్తూ ఉండండి" అని ఓ ముక్క రాసారు. ఆ ప్రోత్సాహం నా వంటి కొత్త రచయిత్రికి కొండంత బలాన్ని ఇచ్చింది.

ఆ తరువాత హైదరాబాద్ వచ్చినప్పుడు 'ఆంధ్రప్రభ' ఆఫీసుకి వెళ్లి పరిచయం చేసుకుంటే పుట్టింటికి వచ్చిన ఆడపిల్లను చూసినట్టు నా చుట్టూ అందరూ చేరి అభినందనలు తెలియచేయటం... ఓహ్! తలచుకుంటే ఇప్పటికీ కళ్లు చెమరిస్తాయి. ఇక వెనక్కి తిరిగి చూసుకునే అవసరం రాలేదు. ఆ అయిదారు కథలు 'ఆంధ్రప్రభ'కి పంపించాను.

"మా పత్రికకి కథలు పంపండి" అని ఇతర పత్రికలవారి దగ్గర నుండి ఉత్తరాలు వచ్చేవి.

ఇది ఇలా జరుగుతూ ఉండగానే 1982, అక్టోబర్ చతురలో "ప్రేమలేఖ" నవల వచ్చింది. ఆ నవలే "శ్రీవారికి ప్రేమలేఖ" సినిమాగా వచ్చింది. నాకు మరింత పేరొచ్చింది.

ఇప్పటిదాకా ఆపకుండా రాస్తూనే ఉన్నాను. 2009లో నా రచనలను నేనే సొంతంగా 'శ్రీ రిషిక పబ్లికేషన్స్' పేరుతో అచ్చు వేసుకోవటం మొదలుపెట్టాను. ఇప్పటివరకూ 8 పుస్తకాలు వేసాను. రెండో ముద్రణ, మూడో ముద్రణ కూడా వేసాను. ఇప్పుడు మార్కెట్‌లో నా బుక్స్ ఒకటి రెండు తప్పించి లేవు. ఇంకా 8 పుస్తకాలకి సరిపడా ముడిసరుకు ఉంది.

ఇప్పుడు "స్క్రిప్ట్ సిద్ధంగా ఉంది... సినిమా తియ్యండి" అచ్చు వేయిస్తున్నాను. అందుకు ఒక కారణం ఉంది. ప్రతి వ్యక్తి జీవితంలోనూ కొన్ని మధురానుభూతులు ఉంటాయి. మొదటి పంట చేతికందిన నాడు రైతు పొందే ఆనందం, తొలి సంతానాన్ని

పొత్తిళ్ళలో చూసుకున్నప్పుడు తల్లి పొందే ఆనందం, ఉద్యోగం వచ్చిందని తెలిపే ఉత్తరాన్ని అందుకున్న నిరుద్యోగి ఆనందం ఆ కోవకు చెందుతాయి.

అదే విధంగా మొదటి రచనను అచ్చులో చూసుకున్నప్పుడు రచయిత్రి పొందే ఆనందం అనిర్వచనీయం. అటువంటి అనుభూతిని నాకు కలిగించింది ఈ "స్క్రిప్ట్ సిద్ధంగా ఉంది... సినిమా తియ్యండి."

అడిగిన వెంటనే ఈ నారచన గురించి అమూల్యమైన అభిప్రాయాలను వెలిబుచ్చిన శ్రీ కవనశర్మగారికి, వసుంధర (శ్రీ జొన్నలగడ్డ రాజగోపాలరావు, శ్రీమతి రామలక్ష్మి) దంపతులకు, శ్రీ సత్యమూర్తిగారికి నా కృతజ్ఞతలు.

అలాగే పుస్తకం డి.టి.పి. దగ్గర నుంచి ముద్రించే వరకు సహకారం అందించిన శ్రీ ప్రసాద్ కొమ్మూరికి గారికి నా కృతజ్ఞతలు.

ప్రకటన ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ వారికి ధన్యవాదాలు.

నా రచనలను ప్రచురించిన పత్రికలవారికి, పుస్తక విక్రేతలకు, నా రచనలను ఆదరిస్తున్న పాఠకులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

**- పొత్తూరి విజయలక్ష్మి**

15.05.2015

# స్క్రిప్టు సిద్ధంగా ఉంది సినిమా తియ్యండి...!

| | | |
|---|---|---|
| సూచన పట్టిక | : | |
| సై.హీ. | : | సైడు హీరోయిన్ |
| హీ.తండ్రి | : | హీరోయిన్ తండ్రి |
| సై.హీరో | : | సైడు హీరో |
| ద.ర.స. | : | దర్శకునికి రచయిత్రి సలహా |
| ని.ర.స. | : | నిర్మాతకు రచయిత్రి సలహా |

మొదటి సీను వోడంత కారు. ఇంపోర్టెడుది. రయ్యి మంటూ దూసుకు వస్తూంది. దాని మీద టైటిల్సు. కాసేపు ముందు అద్దం మీద, కాసేపు బానెట్ మీద, కాసేపు సీట్ల మీద, కాసేపు డిక్కి మీద డైరెక్టరు పేరు హీరో మొహం మీద వెయ్యటంతో టైటిల్సు అయిపోయాయి.

ఆ కారులో హీరో లేటెస్ట్ మోడల్ సూట్, కళ్ళజోడు, చేతిలో సిగరెట్. స్టైయిలుగా వచ్చి బ్రహ్మాండమైన బంగళా ముందు ఆగాడు. లోపలకు వచ్చాడు. బ్రహ్మాండమైన సెట్టింగు. డజను మంది నౌకర్లు చేతులు కట్టుకుని నుంచున్నారు. “ఏం రామయ్యా? ఏం సుబ్బయ్యా? బాగున్నారా! నేను విదేశాలకు వెళ్ళిన ఈ రెండు సంవత్సరాలూ బాగున్నారా? ఇప్పుడు బాగున్నారా?” అంటూ అందరినీ పలకరించి చివరగా ముసలి విధవరాలైన పని మనిషి దగ్గరకు వచ్చి-

“ఏం శాంతమ్మ! బాగున్నారా?” అన్నాడు.

"నాకేం బాబూ! బాగానే ఉన్నాను. అయినా నీలాటి యజమాని ఉండగా నాకు ఏం కొరత" అంది శాంతమ్మ.

"ఆగు, శాంతమ్మా! అలా అనకు. నాగుండె బ్రద్ధలయిపోతూంది. నేను నీకు యజమానినా? అయ్యో ఎలాటి మాట విన్నాను? చిన్నప్పుడే తల్లిదండ్రులకు దూరం అయిన నన్ను తల్లిలా పెంచిన నువ్వు ఈ మాట అన్నావా? ఈ మాట విని కూడా నాగుండె ఆగిపోదేం?" అంటూ ఆక్రోశించాడు హీరో.

"ఆగు, నాయనా, ఏడవకు. నువ్వు ఏడిస్తే నేను చూడలేను. మీనాన్న కూడా ఇంతే. శాంతమ్మా! బాబుని బాగా చూసుకో అని ఏడిచేవాడు. భరించలేక పోయేదాన్ని. ఇప్పుడు నువ్వు ఏడిస్తే నాకూ బాధగా ఉంది, నాయనా!" అంది శాంతమ్మా ఏడుస్తూ.

వీళ్ళిద్దరినీ చూసి పనివాళ్ళు అందరూ కంట తడి పెట్టుకుంటారు. వెంటనే ఇంకో పనివాడు కమేడియన్ వచ్చి – చిన్నబాబు వస్తే అలా ఏడుస్తారా అని కసిరి, నాలుగు జోకులు వేసి అందరినీ నవ్వించి వెళ్ళిపోతాడు.

ఇక హీరో చుట్టూ బోలెడు మంది స్నేహితులు. క్లబ్‌లో పైన పావు మీటరూ, కింద అర మీటరూ గుడ్డ కట్టుకున్న అమ్మాయితో డాన్సు... తాగుడు పార్టీలు, హడావిడి, ఆర్భాటం, అల్లరి ఆగడం, డాన్సులూ, పాటలూ, జోకులూ, కూతలూ, ఆడపిల్లలని ఏడిపించటం, జోరు జోరుగా ఒక రెండు రీళ్ళు కళ్ళు మూసుకుని లాగెయ్యాలి.

అలాగే ఒకరోజు ఓ అమ్మాయిని మోకాళ్ళు దాటిన జడ గలదాన్ని నేలకు తాకిన పమిట గలదాన్ని చేతుల్లో పట్టుకున్న పుస్తకాలు గుండెకు ఆనించుకుని నడుస్తున్న సై.హీ.ని ఏడిపిస్తాడు హీరో. చెంప చెళ్ళుమనిపించి నాలుగు డైలాగులు కొట్టి వెళ్ళిపోయింది సై.హీ.

కసిగా ఆ అమ్మాయి వెళ్ళిన వైపు చూసి– "చూస్తాను. నన్ను చెంప దెబ్బ కొడతావా? నీ అంతు తేలుస్తాను. నిన్ను సర్వనాశనం చేస్తాను" అని వికటంగా నవ్వాడు హీరో.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Script+Sidhamga+Undi+Cinema+Teeyandi**

* * *